

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 పేజీలు 8

## అఖండ భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** అఖండ భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి పాకిస్థాన్ ఉగ్రవాదులు కుట్ర చేస్తున్నారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో న్యాయవాదులు చేపట్టిన ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి సోదర భావంతో జీవిస్తున్నామని, పాకిస్థాన్ ఉగ్రవాదులు, భారతదేశంలో కులమతాల మధ్యన చిచ్చు పెట్టి దేశం లో అల్లర్లు సృష్టించేందుకు పన్నాగం పన్నారన్నారు. భారత ప్రభుత్వం, దేశ సైనికులు ఏ నిర్ణయం తీసుకున్నా దేశం మొత్తం రాజకీయాలకు అతీతంగా, పార్టీ భావ జాలాలకు అతీతంగా ఏకతాటి మీద ఉండి, అండగా ఉండాల్సిన సమయం అని ఆయన చెప్పారు. ఇప్పుడిప్పుడే కాశ్మీర్ లో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతూ కళకళలాడుతూ ఉందని, టూరిస్టులు పెరగడంతో కాశ్మీర్ ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని, అక్కడ వారి జీవన ప్రమాణాలు కూడా అభివృద్ధి చెందుతున్నాయని, పాఠశాలలు కూడా అభివృద్ధి చేసుకుంటూ కులమతాలకు అతీతంగా వారు సంతోషంగా మంచి జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు పాక్ ఉగ్రవాదులు మిగతా 2లో

## భూ భారతి చట్టం ప్రతీ పేదోనికి చుట్టం

### - ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి




**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రం లో రైతు వేదికలో జరిగిన భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై మండల అధికారులు రైతులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈసేవలు ప్రారంభమవుతాయని భూభారతి చట్టం ప్రతి ఒక్కరికీ న్యాయం చేయగలిగే విధంగా ఉందని తెలిపారు. కొత్తకోట, మదనాపురం, మండలాలు సంబంధించిన భూభారతీ అవగాహన కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించినా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆర్డీవో సుబ్రమణ్యం అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రారంభించిందని అన్నారు. చాలామంది రైతులు భూ సమస్యలపై కోర్టులు ఆశ్రయించాల్సి వచ్చిందని, ఈ భూభారతి చట్టంలో ఇచ్చిన అంశాలపై రైతులకు న్యాయం జరుగుతుందని రైతులు కిందిస్థాయి నుండి పై స్థాయికి వెళ్తే పరిస్థితి లేకుండా ఈ ప్రభుత్వం రైతులను దృష్టిలో పెట్టుకొని ఈ భూభారతి చట్టం తీసుకువచ్చిందని సన్న,చిన్నకారు రైతులకు కూడా ఈ చట్టంలో న్యాయం జరుగుతుందని వారసత్వ పట్టాలు సులభంగా జరుగుతాయని, వారు రైతులకు అవగాహన కల్పించారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సరకాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. గతంలో ధరణి అంటేనే దరిద్రం అని,ధరణి అంటేనే కల్వకుంట్ల కుటుంబం అనీ,కల్వకుంట్ల కుటుంబం కోసమే సృష్టించుకున్నది ధరణి పోర్టల్ అనీ, ధరణి అనేది పేదవాడికి ఇది ఉపయోగకరం గా ఉండేది కాదని, భూ భారతి చట్టం అంటే ప్రతీ పేదోనికి చుట్టమని అన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

### ధరణితో సాధ్యం కాని భూ సమస్యలు

## భూ భారతితో సాధ్యం

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ వాటిటి శ్రీహరి



**నర్వ మేజర్ న్యూస్:** ధరణి తో సాధ్యం కాని ఎన్నో భూ సమస్యలకు కొత్త చట్టం భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. గత ధరణి చట్టం స్థానంలో ప్రభుత్వం కొత్తగా భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిందని వారు తెలిపారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా గురువారం మక్తల్ నియోజకవర్గంలోని నర్వ మండల కేంద్రాల్లోని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాన్ని గత జనవరిలో రూపొందించిన ప్రభుత్వం కేవలం మూడు నెలల్లో రూల్స్ ను కూడా తీసుకొచ్చిందని తెలిపారు. గతంలో చట్టం తీసుకు రావడానికి 13 సంవత్సరాలు పట్టిందన్నారు. ఈ కొత్త చట్టం పై అవగాహన కల్పించేందుకు ఈ నెల 17న మక్తల్ లోనూ రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్త చట్టం లో 4, 5, 6, సెక్షన్లు రైతులకు ఉపయోగపడే ప్రొవిజన్స్ ఉన్నాయని చెప్పారు. అలాగే సాదా బైనామాల పరిష్కారానికి కూడా కొత్త చట్టం లో ప్రత్యేక ప్రొవిజన్ ఉందని, మిషన్ మోడ్ లో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గతంలో అన్ని మిగతా 2లో

## రోగులకు మరింత మెరుగైన సేవలందించాలి

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆసుపత్రికి వచ్చే రోజులకు మరింత మెరుగైన సేవలందించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రం కు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడంతో డయాలసిస్ రోగుల మధ్య ఎమ్మెల్యే కేక్ కట్ చేసి తినిపించారు, డయాలసిస్ యూనిట్ కి అపెక్స్ కిడ్నీ కేర్ అందించిన అవార్డు షీల్డ్ ను ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాంకు ఎమ్మెల్యేఅందజేశారు. ఈ సందర్భంలో నిమ్స్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ గంగాధర్ తో జూమ్ మీటింగ్ లో ప్రసంగించి వారికి మన డయాలసిస్ యూనిట్ తరపున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వార్డు పక్కన నిర్మించిన రోగి సహాయకులు వేచి ఉండే షెడ్డుని, మొదటి అంతస్తులో నిర్మించిన అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ ను రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం డయాలసిస్ సిబ్బంది అందరిని ప్రశంసించి రోగులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు, ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు బృంగి ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ్ కుమార్,



2లో

## దేశ సంపదను కొల్లగొట్టేందుకే వక్ఫ్ సవరణ చట్టం

### - ఆవాజ్ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



**పాలమూరు మేజర్‌న్యూస్ :** దేశంలో ముస్లింల ఆస్తులను కొల్లగొట్టేందుకే వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టన్నికేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, నేడు ముస్లిం చట్టాలపైనదాడి, భవిష్యత్తులో ఇతర మతస్తుల ఆస్తుల పైన దాడి చేస్తారని గురువారం జిల్లా కేంద్రంలో సిఐటి యూ జిల్లా కార్యాలయంలో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశం లో ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్, ఆల్మేవ రాష్ట్ర అధ్యక్షులు ఫరూక్ హుసేన్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాము లు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్, సిపిఎం సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురు మూర్తి, రిటైర్డ్ లెక్చరర్ గులాం గౌస్, ఆవాజ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఖయ్యూ ం, సలీం, ఆవాజ్‌నాయకులు సయ్యద్ జహంగీర్, సయ్యద్ గౌస్, కమరలి, సిపిఎం సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి ఆదివిష్ణు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముందు అంగన్వాడీల ధర్నా



**పాలమూరు మేజర్ న్యూస్ :** మే నెల అంతా వేసవి సెలవు లు ఇవ్వాలని కోరుతూ సిఐట యు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు గురువారం కలెక్టరేట్ ముందుధర్నా చేప ట్టారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు, మినీ టీచర్లకు, హెల్పర్లకు మే నెల మొత్తం సెలవులివ్వా లని, గతంలో ఐసిడిఎస్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను కలిసి విజ్ఞప్తి చేయ గా టీచర్లకు హెల్పర్లకు మినీ టీచర్లకు సెలవులు ఇస్తామని వాగ్దానం చేసిందని గుర్తు చేశారు. ఏవో శంకర్‌కు వినతిపత్రం అందజేశారు.యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కవిత ,సరోజ, గౌసియా, సుగుణ, సువర్ణ, గౌస్య, నరసమ్మ ,రేణుక, చంద్రకళ లక్ష్మీ రాజ్యలక్ష్మి,, నాగమణి, లీల ప్రభావతి పాల్గొన్నారు.

## అఖండ భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

పన్నాగం పన్నారని ఆయన అన్నారు. ఈ దేశం నాది, ఈ దేశం మనది అనే భావన మనకందరికి ఉండాలని, ఈ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, గుండా మనోహర్, వీరబ్రహ్మాచారి, రమాకాంత్ గౌడ్, మురళి కృష్ణ, లక్ష్మయ్య, కృష్ణయ్య, అనంతచారి, శ్రీపాదరావు, విక్రం గౌడ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మరింత మెరుగైన సేవలందించాలి

(మొదటి పేజీ తరువాయి)

శ్రీకాంత్ రెడ్డి, ఎజాస్, రమాకాంత్ రెడ్డి, జిల్లెల్ల రాములు, రేష్మ, వైద్యులు డాక్టర్ యశోద, విష్ణు, శివ, స్వప్న, షకిల్, డయాలసిస్ యూనిట్ క్వాలిటీ మేనేజర్ సిగ్మతుల్లా, టెక్నీషియన్ పవన్, అనూష, నర్సింగ్ సిబ్బంది శిరోమణి, బాలమణి, జాయ్ మెర్సి, సునీత, ల్యాబ్ టెక్నీషియన్లు ఫార్మసిస్టులు, ఆరోగ్య మిత్రాలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు,

## భూ భారతితో సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

అధికారాలు కలెక్టర్ వద్దనే ఉండేవని, ఇప్పుడు తహసిల్దార్, ఆర్డీఓ, రెవెన్యూ కలెక్టర్ స్థాయిలోనూ అధికారాలు ఉన్నాయన్నారు. పైలెట్ మండలంలో వచ్చిన భూ సమస్యలను మిషన్ మోడ్ లో పరిష్కారం చూపిస్తామని, ఆయా సమస్యల పరిష్కారానికి ఎంత సమయం పడుతుందో తెలుసుకుని జూన్ 2 తర్వాత జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించి కొత్త చట్టం ప్రకారం పరిష్కారం చూపిస్తామన్నారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ భూ భారతి చట్టాన్ని తీసుకురావడానికి 10 నెలలు అహర్నిశలు సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కష్టపడ్డారని తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సదస్సు ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, అధికారులు, రైతులు పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకుల ఆత్మ శాంతి కోసం రెండు నిముషాలు మౌనం పాటించి మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల తహసిల్దార్ మల్లారెడ్డి, నర్వ ఎంపీడీవో శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షుడు ఎల్ శ్రీనివాస్ రెడ్డి, నర్వ మండల వ్యవసాయాధికారి అఖిల రెడ్డి, డిప్టి తహసీల్దార్ నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శరణప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, యాంకీ వెంకట్ రెడ్డి, వివేక వర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి, రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రుణమూల్ కాంగ్రెస్ అధినేతలను దేశద్రోహులుగా ప్రకటించాలి

### - రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద చర్యను ఖండించని కాంగ్రెస్ రుణమూల్ కాంగ్రెస్ అధినేతలను దేశద్రోహులుగా ప్రకటించాలని వారి పార్టీలను ఎలక్షన్ కమిషన్ దేశద్రోహ పార్టీలుగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ డిమాండ్. మానవత్వానికే మాయని మచ్చగా, కాశ్మీర్లో పర్యాటక మీద జరిగిన ఉగ్రవాదుల దాడిని గాని, వర్క్ చట్టాన్ని అడ్డంగా పెట్టుకుని పశ్చిమ బెంగాల్లో హిందువులపై గత పది రోజులుగా జరుగుతున్న దాడులను గాని భారత జాతీయ కాంగ్రెస్ అని పేరు పెట్టుకున్న పార్టీ అధినేతలు మల్లికార్జున్ ఖరిగే గానీ, రాహుల్ గాంధీ గాని, సూపర్ సోనియాగాని, రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ గాని సనాతన సంస్కృతి వ్యతిరేకి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ గాని ఖండించకపోవడం విచారకరం అన్నారు. అంతేకాకుండా ఈ దాడుల ఉగ్రవాదులకు మద్దతుగా సుప్రీం కోర్టులో వాదిస్తున్న సోకాల్డ్ సెక్యులర్ చట్ట విరుద్ధ న్యాయవాదులు (కపిల్ సిబాల్ గాని, అభిషేక్ మను సింగవి గాని ఖండించకపోవడం వారు ఈ దేశంలో నివసించడానికి అనర్ హులని అనుకోవచ్చు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 370 ఆర్టికల్ రద్దు తర్వాత ప్రశాంత పరిస్థితులు ఏర్పడిన తరుణాన సుప్రీంకోర్టు తీర్పు మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎన్నికలు జరిగిన తర్వాత ఎన్నికైన ముఖ్యమంత్రి మరియు అసెంబ్లీల సాక్షిగా మంగళవారం రోజు పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థల తీవ్రవాదులు అక్కడ పర్యటనకు వచ్చిన యాత్రికులను కుటుంబ సభ్యులను పసిపిల్లలని కూడా చూడకుండా ఫిరంగుల మూత మాదిరిగా తుపాకిలి గుళ్ళకు పని చేసినారు. ఇలాంటి సంఘటనను దేశంలోని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అటకనుండి కటక్ వరకు అన్ని రాజకీయ పార్టీలు ఏకపక్షంగా ఖండించవలసిన తరుణాన కాంగ్రెస్, రుణమూల్ కాంగ్రెస్ డీఎంకే తదితర పక్షాలు వాటి అధినేతలు ఇంతవరకు ఖండించకపోవడం దారుణం. ఇక వారిని దేశ భక్తులుగా పరిగణించకుండా దేశద్రోహులుగా ప్రకటించవలసిన అవసరం ఆసన్నమైంది. ఎలక్షన్ కమిషన్ ఇప్పటికైనా ఈ సంఘటన ఖండించని పార్టీలను ఏకపక్షంగా వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ర్యాంకులే ముఖ్యం కాదు కష్టపడితే మీరే విజేతలు : డిఈఓ ప్రవీణ్ కుమార్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** చదువు అంటే ర్యాంకులని ర్యాంకులు లేకపోతే జీవితమే లేదన్న భావనను సృష్టించారని దీనివల్ల విద్యార్థులు పోటీని తట్టుకోలేక సతమతమవుతున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ ఏపీజే అబ్దుల్ కలాం జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 12 రోజుల వేసవి సైన్స్ శిక్షణా శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డీఈవో మాట్లాడుతూ ,పేదరికంలో పుట్టిన అబ్దుల్ కలాం కూడా తాను కన్నా కళలను నిజం చేసుకుంటూ విజేతగా నిలిచారని అలాంటివారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ ఏర్పాటుచేసిన 12 రోజుల వేసవి శిక్షణ శిబిరం అనంతరం విద్యార్థుల్లో గొప్ప మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగితే తప్పకుండా భవిష్యత్తులో విజేతలుగా చరిత్ర సృష్టిస్తారని అన్నారు. సైన్స్ శిక్షణ శిబిరం విద్యార్థుల్లోని ఆలోచనలకు పదం పెడుతుందని నూతన ఆవిష్కరణల దిశగా నూతనోత్తేజాన్ని కలిగిస్తుందని ఆయన అన్నారు డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. దీనికి విద్యాశాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని ఆయన అన్నారు .ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాతో పాటు ఆదిలాబాద్ లాంటి సుదూర ప్రాంతాల నుంచి కూడా విద్యార్థులు సైన్స్ వేసవి శిక్షణ శిబిరానికి తరలి రావడం గమనార్హం. వందకు పైగా విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నారని 12 రోజులపాటు జరిగే శిక్షణ శిబిరంలో విద్యార్థులు ఎన్నో విషయాలు నేర్చుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు టి ఎన్ శ్రీధర్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ల్యాబ్ జిల్లా అధ్యక్షులు జనార్దన్ తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలి



**చారకొండ: మేజర్ న్యూస్** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో దాన్యం విక్రయించి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్ అన్నారు. గురువారం మండల కేం ద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయశాఖ అధికారి తనూజరాజ్తో కలిసి సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్ ప్రారంభించారు. ఈసందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్ మాట్లాడుతూ రైతులు పండించిన సన్న వడ్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహకంగా క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడం జరుగుతందని అన్నారు. రైతులు వరిధాన్యానికి కనీస మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు. వడ్లను బాగ అరబెట్టి చెత్త, తాలు, మట్టి పెళ్లలు, రాళ్లు లేకుండా శుభ్రపరిచి కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేద్రంలోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరక్టర్ గుండె కొండల్ గౌడ్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, సింగిల్ విండో సీఈవో వెంకటయ్య, ఏఈవో అనూష సిబ్బంది భీమయ్య గౌడ్, నాయకులు జేసీబీ వెంకటయ్యగౌడ్, సీమర్ల సరేందర్ రెడ్డి, పలచ్చ వెంకటయ్యగౌడ్, ఆరేళ్ల పర్వతాలు గౌడ్, నారోజు రవిచారి, రామకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మక అంశాల సమాహారమే చదువుల పండగ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ముడమాల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ అధ్యక్షతన బుధవారం చదువుల పండగ కార్యక్రమాని ఘనంగా నిర్వహించారు. 1 నుంచి 5 వ తరగతుల విద్యార్థులు విద్యాసంవత్సరంలో వారు సాధించిన సామర్థ్యాలు, ప్రతిభాపాటవాలు మరియు సందేశాత్మక సంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాల ప్రదర్శనలతో అందరిని అలరించి ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణం ఓ పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు బడి అభివృద్ధి గురించి, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల ఉపాధ్యాయుల పనితనం గురించి చక్కగా వివరించి వారిని అభినందించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తూ డిజిటల్ తరగతులతో పిల్లలకు సులభతరంగా, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నూతన విద్యా ప్రమాణాలతో విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ బడిలోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమన్నారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనేక మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించి బంగారు భవిష్యత్తు అందించాలన్నారు. అనంతరం అతిథులుగా పాఠశాల బృందం శాలువా పూలమాలతో సన్మానించారు. బీటియం సేవా ఫౌండేషన్ చైర్మన్ బి తిమ్మయ్య విద్యార్థులకు 200 స్కూల్ బ్యాగ్స్ మరియు వీడియోగ్రఫీ, శ్రీ రంగనాథ ఫర్టిలైజర్స్ ఓనర్ వాకిటి భీమశంకర్ 200 ప్లేట్స్ 200 గ్లాస్లు, కాద్రు తమ్మప్ప 250 వాటర్ బాటిల్స్ అందించారు. మరియు విండ్ హెూండా అధినేత కె అశోక్ సిసిటివీలు, మేగాఫోన్స్, నాగిరెడ్డి మినరల్ వాటర్ ప్లాంట్, 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు జె మహేష్ ఆధ్వర్యంలో లైబ్రరీ పుస్తకాలు, స్పోర్ట్స్ కిట్ సమకూరుస్తామన్నారు. 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఈ తిమ్మన్న ఆధ్వర్యంలో 50,000 రూపాయలు, 1998-1999 బ్యాచ్ పూర్వ విద్యార్థులు జి రమేష్ ఆధ్వర్యంలో 15,000 రూపాయలు, కాద్రు వెంకటేష్ 10,000 రూపాయలు, స్వర్గీయ మన్యం కొండ సార్ జ్ఞాపకార్థం జి వెంకటేష్ ఆధ్వర్యంలో 65,000 రూపాయలతో పాఠశాలకు బొమ్మలు, టీ యల్ యం, తంగడిగి నరసింహా ,చక్రపాణి పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, మాజీ సర్పంచ్ తాయమ్మ, జిల్లా విద్యాశాఖ నుండి ఏయంఓ విద్యాసాగర్, సియంఓ రాజేంద్ర కుమార్, సెక్టోరియల్ అధికారి నాగార్జున రెడ్డి, యంఈఓ నిజాముద్దీన్, సి యహెచ్ యం గణేశ్ సింగ్, యస్ ఐ నవీద్, పీఆర్టియూ జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి, రిటైర్డ్ జీహెచ్ యం రాఘవేంద్ర రావు,బీటియం సేవా ఫౌండేషన్ చైర్మన్ బి తిమ్మయ్య , రాఘవేంద్ర,నల్లె నర్సప్ప, మరియు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
25 ఏప్రిల్ 2025

## ఇంటర్ విద్యార్థులను సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు ఆధ్వర్యంలో సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శ్రీ చైతన్య కాలేజీ ఇంటర్ మొదటి సంవత్సరం %వీఆజ% లో అత్యధిక మార్కులు సాధించిన అభిచరణ్ %ం/శీ% గంగారం రాజు455/470, శివాజీ %ం/శీ% తిరుపతయ్య 466/470, సాయి చరణ్ %ం/శీ% రాములు427/470 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా చిట్యాల మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులను అభినందించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ గ్రామ నాయకులు వంగూరు పెద్దనాగన్న, వంగూరు రాములు,గంగారం రాజు, వంగూరు చిన్న నాగన్న, వంగూరు యాదయ్య, పెద్దమునగల్చేడు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట పాట సీడీ ఆవిష్కరణ



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టబోతున్న బడి బాట కార్యక్రమంలో భాగంగా స్థానిక గాయకులు పద్మాలయ, ఇద్రిస్ ,సీతారాం ఆలపించిన రండి రండి రండి... అనే పాట సీడీ ని జిల్లా విద్యా శాఖ అధికారి %ఊా% రమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ పాట విద్యార్థుల్ని వారి తల్లిదండ్రుల్ని అమితంగా ఆకర్షించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడానికి దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తపరిచారు. జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్రావు,బయోసైన్స్ ఫోరమ్ అధ్యక్షులు శేఖర్ గౌడ్ ఫోరమ్ సభ్యులు తిరుపతయ్య ,సురేష్ , విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ వెంకటయ్య ,%+స్త్రవ, దీజూా% గౌరవ అధ్యక్షులు తిరుపతయ్య పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు 4 విద్యార్థులు ఎంపిక



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలోని బిజ్వర్ గ్రామంలో ఈనెల 25, 26, 27 తేదిల్లో మూడు రోజుల పాటు నిర్వహించే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన 4 విద్యార్థులను గురువారం ఎంఈవో రఘునాథ్ శర్మ, పాఠశాల డైరెక్టర్స్ సత్తార్, వహీద్, భాను ప్రకాష్ రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ, పీఈటీ శ్రీనివాసులు అభినందించారు. మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్స్ స్కూల్ కు చెందిన సాయిధాత్రి, అక్షిత్ రెడ్డి, బన్ని, రాకేష్ అనే విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్స్ సాధించి చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఎంఈవో తెలిపారు. క్రీడలను కెరీయర్గా ఎంచుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి దేశానికి పేరు తీసుకరావాలని సూచించారు. విద్యార్థులను విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ ఉన్నవారిని ప్రొత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాని అభినందించారు.

## బుద్ధారం ప్రాథమిక పాఠశాల నుండి 17 మంది విద్యార్థులు గురుకులాల పాఠశాలకు ఎంపిక



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం ప్రాథమిక పాఠశాల నుండి 17 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు గతంలో ఎన్నడు లేని విధంగా ఎంపికైనందుకు అభినందనలు తెలియజేశారు వనపర్తి జిల్లాలోనే గురుకులాలకు ఎంపికలో బుద్ధారం ప్రాథమిక పాఠశాల రెండో స్థానం దక్కించుకుందని హెచ్ఎం రాజశ్రీ అన్నారు ఈ కార్యక్రమంలో అనిత నాగలక్ష్మి సునీత యాదమ్మ కృష్ణ అంగన్వాడి టీచర్లు తదితరులు ఉన్నారు

# ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థినుల సత్తా

### - అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీలను అభినందించిన డిఇఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో నాగర్ కర్నూల్ జిల్లాలోని 6 కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ రమేష్ కుమార్ గురువారం శాలువాతో సన్మానించి ఉన్నత చదువులపై పలు సలహాలు సూచనలు ఇచ్చారు. భవిష్యతలో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. (మార్చి 2025) ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో నాగర్ కర్నూల్ జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో బైపిసిలో కేజీబీవీ చారకోండ విద్యార్థిని యం. శ్రావణి 1000 మార్కులకు 975 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి లో 16వ స్థానంలో నిలిచింది. ఎంపీసీలో నాగర్ కర్నూల్ కేజీబీవీ విద్యార్థిని పి. కృష్ణవేణి 943/1000 మార్కులు సాధించింది. సీఈసీలో కేజీబీవీ తెలకపల్లి విద్యార్థిని బి. దివ్య 941/1000 మరియు ఎంపీహెచ్డబ్ల్యూలో కేజీబీవీ కల్వకుర్తి విద్యార్థిని పి హేమలత 966/1000 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలోనూ కేజీబీవీ విద్యార్థినులు సత్తాచాటారు. ఎంపీసీలో కేజీబీవీ కొల్లాపూర్ విద్యార్థిని బి. అనూష 470 మార్కులకు 462, బైపీసీలో కేజీబీవీ నాగర్ కర్నూల్ విద్యార్థిని జి. విజయ 440 మార్కులకు 433, సీఈసీలో కేజీబీవీ బిజినపల్లి విద్యార్థిని ఆర్. పుష్ప 500 మార్కులకు 467 మరియు ఎంపీహెచ్డబ్ల్యూలో కేజీబీవీ తెలకపల్లి విద్యార్థిని యం. అనూష 500 మార్కులకు 492 మార్కులు సాధించారు. మొత్తం జిల్లాలోని 11 కేజీబీవీ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో 556 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరుకాగా 409 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 527 మంది విద్యార్థినులు హాజరుకాగా 441 మంది ఉత్తీర్ణత సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేకంగా విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్ల ప్రత్యేక అధికారుల సమక్షంలో శాలువాతో సత్కరించి అభినందించారు. విద్యార్థినిలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత చదువులు చదివించాలని, విద్యార్థినిలకు మంచి భవిష్యత్తు ఉంటుందని, తొందరపడి పెళ్లిళ్లు చేసి బాలికల జీవితాలను నాశనం చేయవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి మర్పల్లి మధుసూదన్ రెడ్డి, జిసిడిఓ శోభారాణి, సమగ్ర శిక్ష అభియాన్ కార్యాలయ పర్యవేక్షకులు సుజాత, సీనియర్ అసిస్టెంట్ తిరుపతమ్మ, ప్రత్యేక అధికారులు మంజుల, హసీనా, రమాదేవి, సుమిత్ర, నారాయణమ్మ, ఆయా కేజీబీవీల ఉపాధ్యాయులు, విద్యార్థినిల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించిన ఇర్ఫాన్‌ను అభినందించిన ధరూర్ రవి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ పాలితల్లో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ కటిక దౌలత్ పాషా కుమారుడు ఇర్ఫాన్ విద్యార్థి మొదటి సంవత్సరం ఎంపీసీ 468/470 మార్కులు సాధించి ధరూర్ పేరును రాష్ట్ర స్థాయిలో నిలిపిన విద్యార్థి ఇర్ఫాన్ ను టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి మరియు సీనియర్ రిపోర్టర్ రవి కుమార్, నిరాజ్,జూనైద్,రాజు శాలువా కప్పి స్వీట్ తినిపించి అభినందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యంతో చదువుతో పాటు ఇతర రంగాలలో నైపుణ్యాన్ని కలిగి ఉండాలని, చిన్న వయసులో తమ తల్లిదండ్రుల ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివించి తమ పిల్లలు మంచి గుర్తింపు పొందాలనే సంకల్పం నిజం చేసేందుకు ప్రతి విద్యార్థి ప్రయత్నం చేయాలని, చెడు అలవాట్లకు బానిసలై చిన్న వయసులో జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రతి ఒక్కరూ ఇర్ఫాన్ వంటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థిని వారి తల్లిదండ్రులను ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిర్యాదు దారుడికి చట్ట ప్రకారం న్యాయం చెయ్యాలి

### - జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు



**గద్వాల మేజర్ న్యూస్:** పోలీస్ స్టేషన్ ల నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్స్ దే కీలక పాత్ర అనీ, అందుకు అనుగుణంగా బాధ్యతాతో విధులు నిర్వహించి ప్రజలకు మంచి సేవలు అందించాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ హెడ్ కానిస్టేబుల్స్ అధికారులను ఆదేశించారు. జిల్లా లోని పోలీస్ స్టేషన్ లలో, వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్స్ అధికారులతో జిల్లా ఎస్పీ గ్రీవెన్స్ హాల్ నందు సమావేశమై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ – పోలీస్ స్టేషన్ నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్స్ ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, పోలీస్ వ్యవస్థలో గతంలో కంటే సాంకేతిక పరిజ్ఞానం చాలా పెరిగిందని, సిసిటిఎన్ఎస్ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లలో ఎవరెవరు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. సెక్షన్ ఇంచార్జి తో పాటు కేసుల ఇన్వెస్టిగేషన్ లో అవగాహన మరింత పెంచుకోవాలని అన్నారు. కోర్టు డ్యూటీ అధికారులతో రోజు వారి కోర్టు కేసుల వివరాలు, ట్రయల్స్, సమ్మా న్స్ వివరాలు తెలుసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు దారుడికి చట్ట ప్రకారం న్యాయం చెయ్యాలని , గస్తీ డ్యూటీ వారిని రాత్రి వేళల్లో నేరాలు జరగకుండా బ్రీఫింగ్ చేసి సరైనా విధంగా జరిగేలా చూడాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్ ఇంప్రూవ్ అయ్యేలా ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన హెడ్ కానిస్టేబుల్స్, వివిధ విభాగాల హెడ్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండలం పరిది లోని లక్నారం గ్రామంలో గురు వారము నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల ను ప్రారంభిం చారు మన ఎమ్మెల్యే %ణతీ%. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చేయడంలో ఎల్లపుడు ముందు ఉంటా అని అన్నారు..గ్రామాలు ను అభివృద్ధి చేయడమే ప్రభుత్వం ధ్యేయమని అని అన్నారు,మన ప్రజా ప్రభుత్వం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మ ను జంగయ్య సింగల్ విండో వైస్ చైర్మ ను మామిళ్ల పెల్లి యాదయ్య మాజీ ఎంపీపీ బండ పర్వతాలు లక్నారం ఆర్ రాములు విష్ణువర్ధన్ రావు మాజీ వైస్ చైర్మన్ నరేందర్ గౌడుమండల నాయకులు ,కార్యకర్తలు,గ్రామ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భూ భారతి చట్టం అమలు హర్షణీయం

### - పూలే అంబేద్కర్ జాతర కార్యనిర్వాహక అధ్యక్షులు మామిడి సామెల్



**పాలమూరు మేజర్న్యూస్:** రాష్ట్రంలో ధరణి చట్టం రద్దుచేసి భూభారతి చట్టాన్ని అమలు చేయడం హర్షనీయమని పూలే అంబేద్కర్ జాతర కార్యనిర్వాహక అధ్యక్షులు మామిడి సామెల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ కళాభవనంలో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడారు."గరిభ్ హటావో "అనే నినాదం తో భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుపేదలకు ప్రభుత్వ మిగులు భూమిని పంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ధరణి చట్టం పేరుతో గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు లావుని పట్టా (అసైన్డ్) భూములను లాక్కున్నదని, ఆ భూములను తిరిగి ఇవ్వాలని, నిరుపేదలకు అండగా ఉండాలని కోరారు. సమావేశంలో పూలే – అంబేద్కర్ జాతర వ్యవస్థాపక అధ్యక్షుడు బోయపల్లి నరసిములు,ఎమ్మార్పిఎస్ సినియర్ నాయకులు కావాలి కృష్ణ, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు వెంకట స్వామి, పూలే – అంబేద్కర్ జాతర ప్రధాన కార్యదర్శి అంకిళ్ళ రఘునాథ్ ,రవి కుమార్ పాల్గొన్నారు.

## ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి

### - న్యావాదుల సంఘం అధ్యక్షుడు ఏ అనంత్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఫహల్గాం ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కాశ్మీరును స్వాధీన పరచుకోవాలని న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు ఏ అనంతరెడ్డి అన్నారు. గురువారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఉగ్రవాద చర్యలకు నిరసనగా బాధిత కుటుంబాలకు అండగా సంఘీభావం తెలుపుతూ న్యాయవాదులు విధులను బహిష్కరించి పాల్గొన్నారు. ఉగ్రవాదుల చర్యలను ప్రజలంతా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.ఇలాంటి చర్యలను పునావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయ వాదుల సంఘం ఉపాధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు, సంయుక్త కార్యదర్శి నాగోజి, కోశాధికారి వెంకట్రావు తో పాటు సీనియర్ జూనియర్ న్యాయవాదులు న్యాయ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో స్టేట్ ర్యాంకు సాధించిన అక్షయ ను సన్మానించిన జిల్లా మేఫా సభ్యులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** ఇంటర్ ప్రథమ సంవత్సరం లో 470 మార్కులకు 469 మార్కులు పోంది. రాష్ట్ర స్థాయి లో మొదటి ర్యాంకు సాధించిన చెన్నారం అక్షయను నారాయణపేట జిల్లా మేఫా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రోపేషనల్ అసోసియేషన్ ) ఆద్వర్యంలో గురువారం దామరగిద్ద లో సన్మానించారు. అక్షయ తండ్రి చెన్నారం వెంకటప్ప పి.డి. జట్పీహేచ్ ఎస్. మద్దూర్ బాలుర పాఠశాలలో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మెఫా జిల్లా బాడి ఆద్వర్యంలో అక్షయ ను ఉద్దేశించి మాట్లాడుతూ పట్టుదలతో చదువు కుంటే ప్రతీ విద్యార్థి ఈ విధంగా తమ తల్లిదండ్రుల కు సమాజంలో కీర్తి ప్రతిష్టలతో పాటు , ఉన్నతమైన జీవితం మీ సోంతం అవుతుందని మెఫా సభ్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రోపెషనల్ యూనియన్) నారాయణపేట జిల్లా అధ్యక్షులు నీరటి రాఘవేందర్ నాయుడు, నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ మరియు మరాఠీ నారాయణ ధన్వాడ, పోలెమోని గోవిందరాజులు, కే శ్రీనివాస్ టీచర్ మద్దూర్, వి బసంత్ టీచర్ మద్దూర్, పుట్టి ఈదప్ప పి.ఏ.సి.ఎస్. చైర్మన్, నర్సింలు వార్త విలేఖరి, తలారి సాయిలు బిజెపి నాయకుడు, వై. కృష్ణ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు మే నెలంతా వేసవి సెలవులు అమలు చేయాలి : మున్సిపల్ పార్కు దగ్గర ధర్నా



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** అంగన్వాడీలకు మే నెల అంతా వేసవి సెలవులు అమలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు శశికళ విఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ ప్రసంగించారు విద్యాశాఖలో పాఠశాలలకు వేసవి సెలవులు అమలు చేస్తుండగా అదే పాఠశాలలో పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి సెంటర్లకు సెలవు లేకపోవడం సరేనది కాదన్నారు. ఎండలు తీవ్రత పెరుగుతున్నదని వడదెబ్బతో పసిపిల్లలు అస్వస్థకు గురయ్యే అవకాశం ఉన్నదని, కనుక అంగన్వాడి కేంద్రాలకు మే నెల మొత్తం వేసవి సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ పార్కు ధర్నా చౌక్ నుంచి నారాయణపేట మక్తల్ మద్దూర్ ప్రాజెక్టు పరిధిలోని పదిమంది ముఖ్య నాయకులు కలెక్టరేట్ కి వెళ్లి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి సెలవులు అమలయ విధంగా ప్రయత్నిస్తామని తెలిపారు. ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు పుష్ప, రాధిక ,సావిత్రమ్మ, బుగ్గమ్మ, సుజాత, చంద్రకళ, ఉమా మణిమాల, నారాయణమ్మ , లక్ష్మి , సునీత యశోద అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వార్డ్ కమిటీలే పార్టీ , ప్రభుత్వ ప్రతిష్టకు పట్టు కొమ్మలు

### - కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి వేణుగోపాల్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న పథకాలు, పగ్గడ్బందీగా ప్రతి సామాన్యునికి అందేలా కృషి చేయాలంటే కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలో పేతం చేసేందుకు వార్డు కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగర అధ్యక్షుడు ఎండి. సలీం వార్డ్ నెంబర్ –2 లో ఏర్పాటు చేసిన కార్యకర్త ల సమావేశంలో వివరంగా వివరించారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్లు సరాఫ్ నాగరాజు, కురువ సుధాకర్, మరియు మనోహర్గడ్ ప్రసాద్, వకీల్ సంతోష్ పాల్గొన్నారు. ఇట్టి సమావేశాన్ని ఉద్దేశించి బండి వేణుగోపాల్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు పార్టీ శ్రేణులను సంఘటితం చేసేందుకు , టీం వర్కుగా పని చేసేందుకు ఈ వార్డు కమిటీలు ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. మనిషి ప్రాణం ఉందో! లేదో! తెలుసుకునేందుకు, చేతిని పట్టి నాడీ వ్యవస్థను పరీక్షించి నిర్ణయించినట్టే అలానే వార్డ్ కమిటీలు కూడా ప్రజల్లోకి ప్రతి పథకం విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఉపకరిస్తుందని తెలిపారు. ఈ వార్డ్ కమిటీలను నియమిస్తూనే తెలంగాణ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు, జరుగుతున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కూడా నిర్వహిస్తూ దేశ స్వతంత్రం కోసం పోరాడిన మహనీయులను, రాజ్యాంగాన్ని, ఒక నిర్దిష్ట ప్రణాళిక బద్ధంగా అవమాన పరుస్తున్న బిజెపి పార్టీని ఎండ కడుతూ, ప్రజలను చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందులో భాగంగానే వార్డ్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని, తదుపరి కార్యకర్తలు మూకుమ్మడిగా ర్యాలీగా బయలుదేరి, మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలను, భారత రాజ్యాంగ పుస్తకాన్ని చేత పట్టి , నినాదాలు ఇస్తూ గడపగడపకు కరపత్రాన్ని పంచుతూ, అవగాహన కల్పించడం జరిగింది. నారాయణపేట పట్టణ 2వ వార్డ్ అధ్యక్షుడిగా అఖిల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గుర్మిట్కల్ రవి ఉపాధ్యక్షులుగా మురడి అజయ్ కుమార్, ఆకుతోట వినోద్. కార్యదర్శులుగా: కొత్త కాపు చెన్నారెడ్డి, చింత రాకేష్. వాడు ప్రత్యేక ఆహ్వానితులుగా: జొన్నలు సుభాష్, నూర్ వినోద్ సుతారి సత్తిరెడ్డి, ఎండి రియాజ్. మీడియా పబ్లిసిటీ ఇంచార్జ్ సంధ్య లను ఎన్నుకోవడం జరిగింది.

## ఈనెల 26న భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

### - జాతర కర పత్రాలు విడుదల చేసిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 26న నాగర్ కర్నూల్ లో జరిగే మహనీయుల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గురువారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఎస్పీ నాయకులతో కలిసి ఛలో నాగర్ కర్నూల్ మహనీయుల జాతర బహిరంగ సభ కరపత్రాలు విడుదల చేసారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆధిపత్య కుల రాజకీయ పార్టీల మాయలో బహుజన ప్రజలు మోసపోవద్దని కోరారు.బలహీన వర్గాల ప్రజల్ని బీజేపీ,కాంగ్రెస్,పార్టీలు ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేస్తున్నాయని, ఆ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పి పేదల రాజ్యాన్ని సాధించాలన్నారు.ఈ దేశ బహుజనుల తల రాతలు బీఎస్పీ తోనే మారుతాయని,బహుజన ప్రజల రాజ్యాధికార పోరాటంలో బీఎస్పీ తో కలిసి రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండారి చంద్ర శేఖర్,మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు గువ్వల తిరుపతి,మండల అధ్యక్షులు పరుశురాం,కృష్ణ మండల అధ్యక్షులు మల్లికార్జున్, నారాయణ పేట సోషల్ మీడియా ఇంచార్జీ అశోక్,బీఎస్పీ నియోజకవర్గ నాయకులు ఎర్ర కృష్ణ, అజయ్, వెంకటయ్య ముదిరాజ్,నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ స్కిప్పింగ్ డే దినోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** గురువారం జాతీయ స్కిప్పింగ్ డే ను పురస్కరించుకొని, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో 120 మంది బాలికలకు స్కిప్పింగ్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు బి.గోపాలం స్వంత ఖర్చులతో గెలుపొందిన బాలికలకు మెమొంటోలను, ఓడిన బాలికలందరికీ మెడల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ... 2008 నుండి ప్రతి సంవత్సరము ఏప్రిల్ 24 న దేశమంతట స్కిప్పింగ్ డే ను జరుపుకుంటారని, ప్రతిరోజు 15 నిమిషాలు స్కిప్పింగ్ చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, స్కిప్పింగ్ వల్ల గుండె ఆరోగ్యానికి మంచిదని ,శరీర సమతుల్యతను మెరుగుపరుస్తుందని శరీరానికి బలము చేకూరుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని, తెలివితేటలు, జ్ఞాపక శక్తిని మెరుగుపరుస్తుందని, శరీరంలోని కండరాలు, ఎముకలు దృఢంగా ఉంటాయని ,గుండె జబ్బులు స్ట్రోక్ రాకుండా ఉంటుందని, ఆరోగ్య నిపుణులు తెలిపారని ఆయన అన్నారు.గెలుపొందిన విజేతలు 14 సంవత్సరాల లోపు బాలికలు లక్ష్మి, అంకిత ,అలివేలు, 12 సంవత్సరాల లోపు బాలికలు,రాజేశ్వరి, జోషిత, అఖిల. 10 సంవత్సరాలలోపు బాలికలు లింగమ్మ ,వేద విశిష్ట, నందన, పవిత్ర, వీరితోపాటు పాల్గొన్న బాలికల 120 మందికి మెడల్స్ ను అందజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా టెన్నికాయిట్ ప్రధాన కార్యదర్శి బి. దీప, శిశుమందిర్ కుర్మయ్య, పి ఈ టి నీలి రాఘవేందర్, డి. రాము, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, వివేక్ 120 మంది బాలికలు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాలు జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు



**మాగనూరు మేజర్ న్యూస్ :** వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాల సందర్భంగా మాగనూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 26 27 తేదీలలో మరికల్ పట్టణ కేంద్రంలో సమావేశాలు జరుగుతాయి అన్నారు. మొదటి రోజు వ్యవసాయ కూలీల ర్యాలీ బహిరంగ సభ ఉంటుంది ఈ బహిరంగ సభకు అఖిల భారత అధ్యక్ష కార్యదర్శులు బి వెంకట్ , విజయ రాఘవన్ మరియు సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి నాగయ్య , ఆర్ వెంకట్ రాములు హాజరవుతున్నారు ఈ బహిరంగ సభలో వ్యవసాయ కూలీలకు అందరికీ ఆత్మీయ భరోసా 12000 ఇవ్వాలని కూలీలకు కనీస వేతనం అమలు చేయాలని రోజు కూలి 600 ఇవ్వాలని సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని భూమి లేని వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ భూములు పంచాలని ఈ బహిరంగ సభ నడుస్తుంది కావున కూలీలు అంత పెద్ద ఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఉగ్రదాడికి నిరసన



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** దేశంలోఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి, సిపిఐ నేత గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. కాశ్మీర్ పహల్గామ్ వద్ద భారతీయులు పర్యాటకులు 27 మందిని ఉగ్రవాదులు కాల్చి చంపడంపై సిపిఐ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ అంబేద్కర్ చౌక్‌లో ఉగ్రవాదం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఉగ్రవాదం నశించాలని, మతసామరస్యం విలసిల్లాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సిపిఐ, ఎన్‌యఫ్ఐడబ్ల్యూ, ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ నేతలు కళావతమ్మ, గోపాలకృష్ణ, ఎర్ర కుర్మయ్య, శిరీష, వెంకటమ్మ, జ్యోతి, చిన్న కుర్మయ్య, బాలరాజు రాముడు, నరేష్, వంశి, విజయ్, ప్రకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం ప్రాంతంలో పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తూ గురువారం కల్వకుర్తి న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి ర్యాలీ నిర్వహించారు. కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగత్ పల్లి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ అమాయకుల యాత్రికులను కాల్చి చంపడం దుర్మార్గం చర్య అని, పాకిస్తాన్ కుటిల బుద్ధితో టెర్రరిస్టులను ప్రోత్సహిస్తూ ఇటువంటి ఘాతకానికి పాల్పడుతూ ఉండడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అమరేందర్, వెంకట్ గౌడ్, లక్ష్మీనారాయణ, వెంకటేష్, వెంకటరమణ, జగన్, రామ్ గోపాల్, నాగరాజు, శివకుమార్, శ్రీకాంత్, కోట్ర మల్లేష్, నరేష్, ముకురాల మల్లేష్, ఎముక జంగయ్య, శ్రీను, ఏ మల్లేష్, సుభాష్, మహిళ న్యాయవాది శైలజ తదితరులు ఉన్నారు.



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** గురువారం పియు పరిపాలన భవనం లో జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రవాదుల కాల్పుల్లో చనిపోయిన మృతుల చిత్ర పటాలకు వీసీ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ రమేష్ బాబు ఇతర అధికారుల తో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం 2 నిముషాలు మౌనం పాటించారు. ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ మాట్లాడుతూ ,బైసరన్ లోయలోకి సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి అమాయక ప్రజల ప్రాణాలు తియ్యడం బాధాకరం అన్నారు. కార్యక్రమం లో రిజిస్ట్రార్ రమేష్ బాబు ,అకాడమిక్ ఆడిట్ సెల్ సంచాలకులు డా చంద్రకిరణ్ ,ప్రిన్సిపాల్స్ డా మధుసూదన్ రెడ్డి ,డా కరుణాకర్ రెడ్డి ,డా రవికాంత్ ,బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కాశ్మీర్ లోని పెహల్గామ్ ప్రాంతంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పైశాచికంగా ఒక్కొక్క హిందువులపై దాడులు చేసి హత్య చేయదాన్ని నిరసిస్తూ గురువారం నారాయణపేట జిల్లా, సివిల్, మున్సిఫ్ కోర్టు ల న్యాయవాదులు విధులను బహిష్కరించారు. మృతులకు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు .ఉగ్రదాడినీ పిరికి పంద చర్య గా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ పేర్కొన్నారు. హత్యా కాండను తీవ్రంగా ఖండించారు. మరీ మతం కనుక్కొని చంపడం భారతదేశంలోని ప్రతి పౌరుని హృదయం కలచివేసిందని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,కార్యదర్శి భీంరెడ్డి,కోశాధికారి ఆడెం శ్రీనివాసులు, న్యాయవాదులు పాల్గొన్నారు.




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం ప్రాంతంలో పర్యాటకులపై దాడి చేసి 27 మందిని చంపిన ఉగ్రవాదుల చర్యలను ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని దేశ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని ఎస్ఎఫ్ఐ పియు అధ్యక్ష కార్యదర్శులు బత్తిని రాము, రాజేష్ లు అన్నారు.గురువారం పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల నుండి మెయిన్ గేట్ వరకు ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేశారు. దేశ ప్రజలు ఐక్యతతో దుశ్చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో పి యు ఎస్ ఎఫ్ ఐ ఉపాధ్యక్షులు శ్రీనివాసు, శేఖర్ ,సహాయ కార్యదర్శులు భాను ఆంజనేయులు బాలరాజు నాయకులు బద్రు, సతీష్, రాజు, రాజేశ్వర్, సంగీత ,గౌతమి శ్రీలత, విజయ పాల్గొన్నారు.

# భూ భారతితో అన్ని సమస్యలకు పరిష్కారం : జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్



**మల్దకల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో నిర్వహించిన భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ బి. ఎం సంతోష్ పాల్గొని,చట్టం మరియు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు. ఈ చట్టాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి, అభిప్రాయాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గతంలో ధరణి ద్వారా మన జిల్లా టాప్ 5లో ఉండగా,భూ భారతి చట్టంతో ప్రక్రియలు త్వరగా పూర్తి అవుతాయని తెలిపారు.ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచారని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేయాలో రైతులకు అర్థమయ్యేది కాదని అన్నారు. భూభారతిలో 6 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, తహసిల్దార్ షాహిద బేగం, ఏవో రాజశేఖర్, ప్రజాప్రతినిధులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు. 33

# డ్రగ్స్ నిర్మూలన అవగాహన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన -జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయం లో గురువారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నశా ముక్తభారత్ అభియాన్, డ్రగ్స్ వాడకాన్ని నిషేధిస్తూ డ్రగ్స్ నిర్మూలనలో బాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పోస్టర్ ను జిల్లా ఎస్పి శ్రీ యోగేష్ గౌతమ్ ఆవిష్కరించారు ఈసందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మాట్లాడుతూ... డ్రగ్స్ వల్ల సమాజంలో యువ శక్తి విచ్ఛిన్నం అవుతుంది అని డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయి అని అన్నారు. ప్రజలు డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి అని అన్నారు. యువత, విద్యార్థులు దేశ సంపద, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుంది అని మంచి భవిష్యత్తును కోల్పోతారు అదో వ్యసనంగా మారుతుందని తెలిపారు. వీటిని వినియోగించే వారికి సమాజంలో చెడ్డపేరు వస్తుంది అని అన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారు అన్నారు, ఇది మన దేశ యువ శక్తిని నిర్వీర్యం చేస్తుంది అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, సరఫరా చేయడం తీవ్రమైన నేరం అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వండి వీరికి కౌన్సిలింగ్ ఇస్తాము వీరిలో మార్పునకు కృషి చేస్తాము అని అన్నారు. నారాయణపేట జిల్లాలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అన్నారు. అలాగే మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి నిర్మూలన కోసం సంయుక్తంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జయ, సాయి, వాలంటీర్స్ సంధ్య, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసన



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలం జమ్ము కాశ్మీర్ లో పర్యాటకులపై మంగళవారం జరిగిన ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన వారికి నాగపూర్ గ్రామంలో బుధవారం రాత్రి బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం దగ్గర కొవ్వతులు వెలిగించి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహాలగావ్ లొయాలో ఉగ్రవాదుల దాడిలో అమరులైన కుటుంబాలకు ప్రగాఢసానుభూతి తెలియజేస్తున్నాం. మరి దారుణమైన విషయమేమంటే పాయింట్ విప్పి హిందువా ముస్లిమా అని మరీ చెక్ చేసి కాల్చడం దౌర్భాగ్యమైన విషయం.మా భారత సైన్యం వెనకాడదు మీ చర్యకు ప్రతిచర్య కచ్చితంగా తీసుకుంటారని. ఈ సందర్భంగా తెలియజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్ గౌడు తో పాటు ఒగ్గు పరశురాం, జమ్ములు ,మల్లయ్య ,రామకృష్ణ,దివాకర్ ,బ్రహ్మం,సైదులు,జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




**కోస్గి మేజర్ న్యూస్:** పాకిస్థాన్ ప్రేరిపిత ఉగ్రవాదులను అంతమొందించాలని నినాదాలు చేస్తూ పట్టణ మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు.గురువారం పట్టణంలోని మదీన మజీద్ నుండి శివాజీ చౌరస్తా వరకు కోవొత్తులతో సాంఘి బావ ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాదులు ఎవరైనా విడిచిపెట్టొద్దని,దేశం మొత్తం ఒక్కటై ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. అందమైన కాశ్మీరంలో ఉగ్రవాదులు అమాయక హిందువులను మతం పేరు అడిగి మరీ చంపడం దారుణమన్నారు.మతం కన్నా మానవత్వం ముఖ్యమని ఈదేశ పౌరులుగా అందరం ఒక్కటై ప్రభుత్వానికి అండగా ఉండాలని అన్నారు.పర్యాటక రంగం అభివృద్ధి చెందుతున్న కాశ్మీరులో మళ్ళీ ఉగ్రవాదులు దాడులు చేయడం పట్ల దేశ ప్రజలందరూ జాగృతం కావాలని పిలుపునిచ్చారు.మాత ఆధారంగా ఉగ్రవాదులు దాడులు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమము లో మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం కడుకుంట్ల, మెంటేపల్లి చిమన గుంటపల్లి గ్రామాలలో బుధవారం రాత్రి, జమ్మూ కాశ్మీర్లో పహల్గాం లో జరిగిన మారణకాండ కు గురైన హిందూ బంధువులకు అశ్రునివాళ్ళు అర్పిస్తూ క్రొవత్తులువెలిగించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. .ఈ కార్యక్రమాము వాకిటి సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగినది, ఈ కార్యక్రమాములో ఆయన మాట్లాడుతూ తేదీ 22/04/2025 మంగళవారం రోజు జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం లోకి విహార యాత్ర కు వెళ్లిన హిందూ బంధువులను లస్కారే తోయబా ఉగ్రవాద సంస్థకు చెందిన ముష్కరులు హిందు బంధువులను మతం అడిగి మరియు వారి బట్టలను విడిచి చూసి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో మన హిందూ బంధువులు 28 మంది మృతి చెందడం జరిగింది .ఈ వార్త విని అఖండ భారత్ దేశం దిగ్భ్రాంతి గురైనది, అని అన్నారు ఉగ్రవాదుల కాల్పులకు గురైన హిందూ బంధువులకు వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గున్నా లక్ష్మీకాంత రెడ్డి దేశినేని సత్యనారాయణ రావు ,ఎం కుమార్, సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



**కృష్ణ మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్లోని పహెల్గమ్ లో ఉగ్రవాదులు సృష్టించిన నరమేధం పిరికిపంద చర్య అని మండల బిజెపి అధ్యక్షులు నల్లే నర్సప్ప అన్నారు. గురువారం పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ పహెల్గం ప్రాంతంలో మంగళవారం ఉగ్రముకలు జరిపిన దాడులో భారత పర్యటకులు మృతి చెందడం , యావత్ భారతదేశాన్ని కంటతడి పెట్టిందని అన్నారు. ప్రేరేపిత ఉగ్రవాదులు పైశాచికంగా ఒక్కొక్క హిందువును మతం కనుగొని మరి చంపడంపై తీవ్రంగా ఆయన ఖండించారు. పహెల్గమ్ దాడికి త్వరలోనే ప్రపంచం ఉలిక్కిపడే విధంగా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ప్రతికారం తీర్చుకుంటుందని పాకిస్తాన్ ఉగ్ర మూకలను, వారికి సహకరించిన మతోన్మాదులను ఎక్కడ ఉన్న వెతికి పట్టుకుని ఏరుపడడం ఖాయమని హెచ్చరించారు. ఉగ్రవాదుల చేతిలో అమరులైన భారతీయులకు నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి మృతి చెందిన కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# వ్యక్తి అదృశ్యం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామానికి చెందిన రాకాసి ధర్మారెడ్డి (60) అదృశ్యమైనట్లు రాకాసి లోకేశ్వర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి ఈనెల 22వ తేదీ సాయంత్రం గ్రామంలో ఉన్న రచ్చకట్ట దగ్గరికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడని తిరిగి ఎంతసేపటికి ఇంటికి తిరిగి రాలేదు చుట్టుపక్కల ప్రాంతాలు బంధువుల ఇంటిదగ్గర వెతికినప్పటికీ ఆచూకీ దొరకలేదని దీంతో కుమారుడు లోకేశ్వర్ రెడ్డి గురువారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు



# చెరువులో పడి వివాహిత మృతి

**బిజినపల్లి మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు చెరువులో పడి వివాహిత మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని పాలెం గ్రామంలో గురువారం వెలుగులోకి వచ్చింది. స్థానికలు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన బిజినపల్లికి చెందిన గుంపాల లక్ష్మమ్మ (46) బుధవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి వస్తానని చెప్పి మళ్లీ రాలేదన్నారు. అప్పటి నుంచి కుటుంబీకులు ఆమె కోసం వెతుకుతున్నారని వెల్లడించారు. కాగా గురువారం ఆమె పాలెం పెంటోని చెరువులో మృతి చెంది శవమై కనిపించినట్లు తెలిపారు. గమనించిన చుట్టుపక్కల వారు పోలీసులకు, కుటుంబీకులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని ఆమెను లక్ష్మమ్మగా గుర్తించారని వివరించారు. మృతురాలికి భర్త వెంకటయ్య తోపాటు ముగ్గురు సంతానం ఉన్నారని పేర్కొన్నారు. పోలీసులు శవాన్ని బయటకు తీసి, పంచనామా తర్వాత భర్త వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.



# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ రాజనగరం 12వ వార్డుకు చెందిన రక్త ఎలమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రాజనగరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త గొల్ల శీను,మాజీ సర్పంచ్ చింతకుంట కృష్ణయ్య, మాజీ అధ్యక్షులు బోయ సత్తయ్య, మాజీ సింగల్ వెండో వైస్ ప్రెసిడెంట్ ముద్దంగుల శీను, ముద్దాంగుల రామచంద్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, ముద్దంగుల పెద్ద వెంకటయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెండెం కురుమూర్తి ఆటో, పసుపుల దస్తగిరి, సారగండ్ల మన్యం, సింగల్ వెండో డైరెక్టర్ సంజీవ్ సాగర, బిసన్న, రక్త కాశన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దాంగుల అంజి, రక్త రాములు, దాసర్ల బాలస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మహిళ అదృశ్యం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన జోగి ఎల్లమ్మ 40 ఏళ్ల మహిళ అదృష్టమైందని ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి బుధవారం జోగి ఎల్లమ్మ తమ్ముడు ఇల్లయిన ఏదులకు పోయి వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయిందని సాయంత్రం అయినా ఇంటింటికి రాకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల్లో బంధువుల ఇంటి దగ్గరకు వెతకగా ఆచూకీ తెలవకపోవడంతో జోగు రామస్వామి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు



# అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

**చారకొండ: మేజర్ న్యూస్ :**మండలంలోని నూకలచింతవాడికతండాకు చెందిన తుర్కలపల్లి మాజీ సర్పంచ్ గణ్యానాయక్ (70) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఈసందర్భంగా పలువురు నాయకులు, గ్రామస్థులు గణ్యానాయక్ మృతదేహంపే పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన సర్పంచిగా ఉన్న సమయంలో గ్రామానికి చేసి సేవలను గుర్తు చేసుకొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ భాస్కర్ నాయక్ ప్రోగ్రామ్ ఆఫీసర్,గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అటెండెన్స్ రిజిస్టర్ ను,ఓపీ సేవలు,ల్యాబ్ సేవలు వ్యాక్సినేషన్ రూమ్,బాలింతలు నవజాత శిశువుల ఆరోగ్యం గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంబడి డాక్టర్ తేజశ్రీ,సుభాష్ చంద్రబోస్,చక్రపాణి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రం బీసీ కాలనీకి చెందిన తొండ కుర్మయ్య బుధవారం గుండెపోటుకు గురై చనిపోవడం తో ఎం ఎల్ ఏ జి. మధుసూదన్ రెడ్డి బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపి ఆర్థిక సాయం పంపారు. అదేవిదంగా అడ్డాకుల మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి విచారం వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం పంపగా బుధవారం కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా మృతునికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు.



# 30,న భూభారతి అవగా హన సదస్సు విజయవంతం చేయండి. తహసిల్దార్ కె ,ఎల్లన్న

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి పథకాన్ని రైతులు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈనెల 30 న మండల కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో భూభారతి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ కె ,ఎల్లన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ భూభారతి అవగాహన సదస్సును ఈనెల 25న నిర్వహించాల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల ఈ అవగాహన సదస్సును ఈనెల 30 న నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు . ఈ భూభారతి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి హాజరవుతున్నట్లు తహసిల్దార్ తెలిపారు మండలంలోని రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భూభారతి అవగాహన సదస్సు ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# ఇంటర్ టాపర్ సాత్విక్ ను అభినందించిన తిరుపతి రెడ్డి..

**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి పట్టణానికి చెందిన మూలింటి శంకర్ కుమారుడు సాత్విక్ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించడం పట్ల కొడంగల్ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలలో తెలంగాణ విద్యార్థులు దేశం గర్వపడేలా మార్కులు సాధించి మంచి ఫలితాలను రాబట్టారని అన్నారు. సాత్విక్ ను అభినందిస్తూ భవిష్యత్తు లో ఉన్నత స్థానాలను అధిరోహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్,మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, నాగులపల్లి నరేందర్,భానునాయక్,బాలేష్,మాస్టర్ శ్రీనివాస్,రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల క్షేత్రస్థాయి పరిశీలన

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంపికైన లబ్ధిదారుల పరిశీలన క్షేత్రస్థాయిలో జరుగుతోంది. గురువారం ఎంపీడీవో జయరాం నాయక్,బట్టోనిపల్లి తాండ, కొల్లూర్ ,కేశవరావుపల్లి,దేపల్లి,నవాబుపేట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంపికైన లబ్ధిదారులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ మెంబర్స్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి

**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు ప్రథమ పుత్రిక జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి. ఈ వేడుకల సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు గ్రామ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని అలాగే విద్యార్థుల కోసం మరియు మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుటుంబ సభ్యులతోపాటు వివిధ గ్రామాల నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం సోదరుడు

**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన తెలంగాణ రాష్ట్ర సిఎం సోదరుడు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి. గురువారం రోజు ఆయన తో పాటు నారాయణ పేట నియోజకవర్గ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మరియు కాడ అధికారి వెంకట్ రెడ్డి పాల్గొని అల్లిపూర్ – దుప్పడుగట్టు– గోకుల్ నగర్,మోమినాపూర్ –బండ గోండా బిటి రోడ్డు,బొమ్మన్ పాడ్ – మోమిన పూర్ బిటి రోడ్డు, పెద్రిపాడ్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం అలాగే మద్దూరు పట్టణ కేంద్రంలో ఎంపీపీ ఎస్ పాఠశాల మరియు అంగన్వాడి భవనానికి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి కోస్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్ది భీమప్ప, పిఎసిఎస్ చైర్మన్ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రమేష్ రెడ్డి, తిరుపతి రెడ్డి,హన్మి రెడ్డి, వీరారెడ్డి నిడ్జింత విజయ్,రామకృష్ణ,వెంకట్ , సంజీవ్ గౌడ్ మల్లికార్జున్,జంగం బాబు, చందు,యాసిన్, రహీమ్,అశోక్ గౌడ్, చంద్రప్ప,వివిధ గ్రామాల మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నాసాగర్ లో వారం అంగడి ఏర్పాటు చేయాలని వినతి

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో వారంలో ఒక రోజు కూరగాయల సంత బజార్ (అంగడి) ఏర్పాటు చేయగలరని అందుకు సంబంధించిన ఆదేశాలను గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఆదేశాలు జారీ చేసి సంత బజారుకు కావలసిన స్థలము చూపించాలని ,గ్రామ అభివృద్ధిలో భాగంగా సంత బజారుకు కావలసిన అంశాలను గురించి ప్రజలకు వివరించి చెప్పాలని మండల కార్యాలయంలో ఎంపీడీవో అందుబాటులో లేకపోవడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ నారాయణకు వినతి పత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మెన్స్ రేట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, మహేందర్ సురేందర్ గౌడ్, రాజు గౌడ్ అనిల్ గౌడ్, మధు, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలు, సీసీ కెమెరాల ఏర్పాటు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని వినతి

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలోని చట్టాలు, నేరాలు ఘోరాలు దొంగతనాలు,మోసం, సైబర్ నేరాలు, సోషల్ మీడియా మద్యానికి , మత్తు పదార్థాలకు బానిసైన వారి పరిస్థితి, బాల్య వివాహాల పై, మైనర్ డ్రైవింగ్, కోర్టు శిక్షలు మహిళా వేధింపులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని అలాగే గ్రామంలో సీసీ కెమెరాల బిగింపు ఏర్పాటు ఉపయోగాలు తదితర అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయాలని గురువారం రోజు మెన్స్ రైట్స్ అసోసియేషన్ తరపున దామరగిద్ద మండలం ఎస్సై రాజు కి వినతి పత్రం అందజేశారు. అందుకు ఎస్సై సానుకూలంగా స్పందిస్తూ అన్నాసాగర్ గ్రామంలో చట్టాలు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం పట్ల చాలా సంతోషకరమని అతి త్వరలో పోలీస్ డిపార్ట్మెంట్ నుండి అవగాహన సదస్సు కూడా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మెన్స్ రేట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్ ,మధు ,కిష్టప్ప ,సురేందర్ గౌడ్, అనిల్ ,నరేష్ ,రాజు గౌడ్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి నసీం సుల్తానా



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి నసీం సుల్తానా గురు వారం జిల్లా కేంద్రం లోని సబ్ జైలును సందర్శించడం జరిగిం ది. జైల్లో ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలు, తినేఆహారపదార్థాలను, వంటగదిని, వాష్ రూమ్ ను పరిశీలించడం జరిగింది. ఖైదీలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా న్యాయసహాయం కావలిస్తే మా సంస్థ తరపున ఉచితంగా న్యాయ సహాయం అందించి అడ్వకేట్ ను నియమిస్తాము అని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ రామ్ ఆర్య డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్, పవన్ శేషు సాయి అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్, నాగరాజు సూపరింటెండెంట్ సబ్ జైల్ నాగర్ కర్నూల్, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** రైతన్నను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల, పంజుగుల, మొకురాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారుల చేత రైతులు మోసపోవద్దనే ఉద్దేశంతోనే రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో పాటు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతు సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తుందన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ యాదవ్, జగన్, జిల్లెల్ల రాములు, రమ కాంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, దేశం పుల్లారెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఆయా గ్రామాల నాయకులు, రైతన్నలు, తదితరులు ఉన్నారు.

## ఒరిస్సా కార్మికుల పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాట్రేవ్ పల్లి రోడ్ లో ఇటుక బట్టి లలో పని చేస్తున్న ఒరిస్సా కార్మికుల పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిల్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి నాగేష్ ఆధ్వర్యం లో పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్య హక్కు చట్టం 2009 అమలు చేయాలని ఇక్కడి పిల్లలకు తక్షణమే ఉపాధ్యాయున్ని కేటాయించి పిల్లలకు విద్య ను అందించాలని మండల విద్యాధికారికి ఆయన విజ్ఞప్తి చేశారు.త్రి బాషా సూత్రం అమలు లో భాగంగా స్థానిక బాషా, మాతృ భాషలో బోధించే విదంగా నైపుణ్యం గల ఉపాధ్యాయులను కేటాయించాలని మండల విద్యాధికారి ఈ అంశంపై దృష్టి సారించాలని బాల కార్మికులకు విద్య వారికి ప్రాథమిక హక్కులో భాగంగా విద్య అందించాలని కోరారు.వచ్చే విద్యాసంవత్సరం బడి బాట కార్యక్రమంలో భాగంగా ఈ సమస్య ను గుర్తించాలని మండల విద్యాధికారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి నాగేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డీజే నర్సింహ, కర్రెమ్ స్వామి,అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జె. నర్సిములు ,భీమేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెల్కపల్లి మండల పరిధిలోని చిన్నముద్దనూర్ గ్రామంలోని గురువారము వరి ధాన్యం %ఖాజూ% సొంత గోదాము ఆవరణలో వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని నాగర్ కర్నూల్ శాసన సభ్యులు డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోని సన్నారకము వడ్లకు ప్రభుత్వము ప్రోత్సహిస్తుందని అన్నారు వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రభుత్వము ప్రోత్సహిస్తుందని అన్నారు రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యము విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో %ఖాజూ% అధ్యక్షులు భాస్కర్ రెడ్డి సూపరింటెండెంట్ మధు రావు మానిటరింగ్ ఆఫీసర్ గణేష్ నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గోపాస్ జంగయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య కార్యవర్గ సభ్యులు రాజ మహేందర్ రెడ్డి, ఉషన్న, లింగస్వామి, నరేందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి. డైరెక్టర్లు తిరుపతయ్య, రాజేందర్ రెడ్డి,%ూణూ, వీ=ూ, వ్రీూణూ, హీూూ%, స్థానిక నాయకులు, అధికారులు, సిఈఓ ధర్మవీర్ సంఘం సిబ్బంది మరియు పలువురు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కూలీలకు నిరంతరంగా ఉపాధి కల్పించాలి : జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



**గద్వాల మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామీణ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు. ఇటిక్యాల మండలం లోని ఇటిక్యాల,ధర్మవరం లోని చేపట్టిన పొలం బాట నిర్మాణ పనులు పరిశీలించి,గ్రామీణ ప్రాంత రైతుల రవాణా సౌకర్యాల మెరుగుదలకు తోడ్పడే ఈ రోడ్ ఫార్మేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి పనిని సమర్థవంతంగా అమలు చేయాలనీ, ఉపాధి హామీ కూలీలకు నిరంతరంగా ఉపాధి కల్పించాలనీ అధికారులకు సూచించారు. ముఖ్యంగా వేసవిలో అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో,కూలీలు ఉదయం వేళల్లోనే పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కూలీలకు వేసవి కాలం నేపథ్యంలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు కనీస వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు అజర్ మొహినుద్దీన్,ఏపీఓలు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## భూభారతితోనే రైతు భూ సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి




**కోయిలకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి తోనే రైతుల భూ సమస్యలు పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న భూభారతి పై మండల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు భూ సమస్యలకు సంబంధించిన లోపాలను భూభారతి ద్వారా క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు పరిశీలించి రైతులకు న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మోహన్ రావు, తాసిల్దార్ రాజా గణేష్, ఎంపీడీవో కాలప్ప, మండల వ్యవసాయ అధికారి వేమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, నారాయణపేట జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు సం గా నోని పల్లి యాదయ్య, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, సంపత్ కుమార్, పి శేఖర్, రవి నాయక్, రమేష్ ముదిరాజ్, సురేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రామస్వామి, గౌస్ , రవి యాదవ్, మనోజ్, అఖిల్ రాథోడ్, కమ్మరి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ ఫెడరేషన్ కప్ పోటీలకు రెఫరీగా శ్రీనివాస్



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** మే 2 నుండి 4వ తేదీ మహారాష్ట్ర రాష్ట్రంలోని అమరావతిలో జరిగే కబడ్డీ ఫెడరేషన్ పురుషుల మహిళల ఛాంపియన్షిప్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి రెఫరీగా ఆర్. శ్రీనివాస్ పాల్గొన్నట్లు మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి.శాంతి కుమార్ ఈ. కురుమూర్తి గౌడ్ తెలిపారు. జిల్లా నుండి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో క్రీడాకారులు రాణించడంతోపాటు సాంకేతిక అధికారులు విభాగ జిల్లా నుండి కబడ్డీ సీనియర్ క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు బాధ్యతలను వహిస్తు జిల్లాకు గుర్తింపు సాధిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస్ మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ సంఘం సభ్యులు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యా యులు తదితరులు అభినందించారు.

## జర్నలిస్టుల హామీలు నెరవేరుస్తాం
### - సీఎం సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మండల పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి. గురువారం రోజు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు వచ్చిన ఆయనకు ఉమ్మడి మద్దూరు మండల జర్నలిస్టులు డబుల్ బెడ్ రూమ్ మరియు రాజీవ్ యువ వికాసం సబ్ ప్లాన్ గురించి ప్రత్యేకంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి స్పందిస్తూ తప్పకుండా జర్నలిస్టుల హామీలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి నెరవేర్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాడ ప్రత్యేక అధికారి వేంకట్ రెడ్డి,పిఏసిస్ చైర్మన్ నర్సింలు, యువనాయకుడు ,రవి కుమార్ ఉమ్మడి మద్దూరు మండల జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు సాయిలు, కార్యదర్శులు సూర్య విలేకరి నిడ్జింత విజయ్, శ్రీనివాస్ గౌడ్, విజయ్ చారి, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757